# ❀ సంక్రాంతి సంబరాలు ❀

గేయరచన: శ్రీ ఎ.వి.యస్. రామారావు.
బొమ్మలు : డా. వై. గురునాథరావు.

45 సంవత్సరాల క్రితం ప్రచురించబడిన గేయరచన - సంఘమిత్ర పాఠకుల కోసం మళ్ళీ ...




శ్రీతమో విచ్ఛేది యటు సం
క్రాంతి పండుగ - రైతులకు వి
శ్రాంతి సౌఖ్యము ఆంధ్రగడ్డకు
శాంతినిడగా జరిగి వచ్చెను.




పాలపొంగులు జాలు వారెడు
లీలలేనును - సిగ్గుదొంతర
లొలుకు నవ్వుల - చిలకరించుచు
తొలుత అక్కా - వచ్చె బావతో.




నింగి నంటెడు - పొగలు మంటలు
నంగనాచిగ యున్న చలి తరు
మంగ జేసెడు - భోగి పండుగ
భంగుభంగున - నేగుదెంచెను.

అన్న భోగీ మంట వేయగ
చిన్నపెద్దా - తలలునంటుక
నాన్న తెచ్చిన క్రొత్త బట్టలు
నలగకుండా కట్టుకొంటిమి.



అమ్మ నాన్నా - అక్కబావా
అన్నతమ్ముడు - చిన్నచెల్లీ
అందరము ఆ - నందమందుచు
విందుచేస్తిమి సందడొల్కగ.



చిన్న అక్కా పెద్ద అక్కా
ఎన్నొ రకముల - రంగుముగ్గులు
తీర్చి దిద్దిరి - వీధివాకిట
తెల్లవారె ఝామ ముందే.




బుడబుడక్కని డమరుకముతో
బుడబుడక్కల వాడువచ్చెను
పొంగజేసే సోదె చెప్పెను
ఊడలాగెను పాతబట్టలు.




చేతవీవన - నెత్తిపై నొక
పాత్ర, - వస్త్రము గప్పుకొని, సా
తాని జియ్యరు - లాలి పాటలు
తనివి తీరగ పాడవచ్చెను.



ఆంధ్రపౌరుష మజేయమంచును,
సాంధ్రతను జూపెట్టి పోరున
కోడిపుంజుల - గొఱ్ఱెపోతుల
జోడుపందెము - చూడవిందగు.

**సంక్రాంతి శుభాకాంక్షలతో ...**

## ఔనా! ... ఏమో!!

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారము అని పేరు. వరి గోదాములకు (ధాన్యము భద్రపరిచే ప్రదేశము, Godown) ప్రసిద్ధి పొందడానికి కారణమైన నది అని కాబోలు శబరి - గోదా(ం)'వరి' అయింది.

సముద్ర గర్భములో భడబాగ్ని ఉంటుంది. అందుకేనేమో సా'గరం'లో నీరు వెచ్చగా ఉంటుంది.

B<u>us</u>h లో us అంతర్లీనంగా ఉంది. గమనించారా?